

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 26 డిసెంబర్ 2025 పేజీలు 8


## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్




**పాలమూరు సూర్యన్యూస్:** మహబూబ్నగర్ పట్టణంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కల్వరి మినో నైట్ బ్రదర్ అండ్ చర్చి, బెతీస్ ద హోలీ చర్చి, ఎంబి బెత్లెహం చర్చి, అగాపే చర్చి, ఎక్లేసియా ఎంబి చర్చి, మెథడిస్ట్ జనరల్ చర్చి, కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఇంట్లో క్రైస్తవ సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆయా ప్రధాన చర్చిల్లో జరిగిన వేడుకల్లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, టిపిసిసి అధికార ప్రతినిధి జహీరాబాద్ సిరాజ్ కాద్రి ఎస్టీసెల్ నాయకులు శేఖర్ నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవేజ్ ప్రవీణ్ కుమార్ రవికురణ్ మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి , సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శంగా నిలిచాయని, సేవా సోదర భావానికి ప్రతికథ వేడుకలు నిలుస్తున్నాయని మతాలకతీతంగా పండుగలు జరుపుకోవడమే సమాజంలో ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తుందన్నారు. శాంతి ఐక్యత సోదర భావంతో మెలగాలని తోటి వారికి సహాయం చేయాలని ఏసుక్రీస్తు బోధించారని దయా కరుణా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజలంతా జీవించాలని ఆకాంక్షించారు.





## యంబిచర్చ్‌లో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ

- వాక్యోపదేశం చేసిన రెవరెండ్ మోజస్
- ప్రత్యేక పాటలతో అలరించిన,యవనస్తులు, మహిళలు
- కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి





**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలోని యంబిచర్చిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు చర్చ్‌లో ప్రత్యేక పాటలతో, క్రిస్టమస్ సందేశంతో ఘనంగా క్రిస్మస్ పండుగను నిర్వహించుకున్నారు. క్రిస్టమస్ వాక్యోపదేశాన్ని అందించడానికి కర్నూలు ప్రాంతం

మిగతా 2లో

## ప్రైవేటు స్కూల్ బస్ బోల్తా

- గాయాల పాలైన విద్యార్థులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** బాలానగర్ మండలం కేతి రెడ్డి పల్లి పెట్రోల్ పంపు వద్ద వద్ద జరిగిన బస్సు బోల్తా పడిన ప్రమాదంలో గాయాల పాలైన షాద్‌నగర్ బుగ్గారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థు లను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం పరామర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వైద్యులతో మాట్లాడి వారికి చికిత్స అందించాలని కోరారు. మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్,ఆర్.టి.ఓ రఘులు దగ్గరుండి

మిగతా 2లో

## కష్టపడి పార్టీకోసం పనిచేసే వారికే తగిన గుర్తింపు

- పని చేయని వారికి ఎమ్మెల్యే, మంత్రులు చెప్పిన టికెట్లు ఇవ్వం
- మండల అధ్యక్షులు పనిచేయకపోతే తొలగించి కొత్తవారికి కేటాయిస్తాం
- నాయకుల మధ్య చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు
- డిసీసీ అధ్యక్షులుగా శివ సేనా రెడ్డి ప్రమాణ స్వీకారం
- హాజరైన మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**సూర్య, వనపర్తి ప్రతినిధి :** కష్టపడి పార్టీకోసం పనిచేసే వారికే తగిన గుర్తింపు ఉంటుందని.. పని చేయని వారికి ఎమ్మెల్యే, మంత్రులు చెప్పిన స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఇవ్వమని డీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్. శివ సేనారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని దాచలక్ష్మయ్య పంక్షన్ హాల్లో నూతనంగా నియమించబడ్డ వనపర్తి డీసీసీ అధ్యక్షులు.శివసేనా రెడ్డి ప్రమాణ స్వీకారానికి మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి, మాజీ పిసిసి అధ్యక్షులు హనుమంతరావు, ఎమ్మెల్యే మేఘా రెడ్డిలు హాజరై య్యారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు. శివసేనా రెడ్డి కార్యకర్తల ను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఏమి జరిగిన విషయాలు నాకు అవసరం లేదు కానీ, ఇకమీదట కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయని వారికి స్థానిక ఎన్నికల్లో సీట్లు ఇవ్వమని తేల్చి చెప్పారు. సీట్ల కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పిన ఇచ్చే ప్రసక్తి లేదని శివసేన రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంపేతం కోసం పని చేయని మండల అధ్యక్షులను తొలగించి కొత్త వారికి కేటాయిస్తామన్నారు. నేనున్న నాలుగేళ్లు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటారని చెప్పారు. నాయకులు కార్యక ర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి వారిలో ధైర్యం నింపాలన్నారు.



## యంబిచర్చ్‌లో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ

(మొదటి పేజీ తరువాయి)

నుండి రెవరెండ్ మోజస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు పుట్టుక చరిత్రను సృష్టించిందని, ఈ విశ్వాన్ని కదిలించిందని, దేవుడు ఆత్మ స్వరూపి అని, దేవుడు శరీరధారి అని, ప్రభువైన ఏసుక్రీస్తు దేవాది దేవునికి, మానవాళికి మధ్యవర్తి అని అన్నారు. దేవుడు ఆత్మ స్వరూపి, త్రియేక దేవుడు, అద్వితీయుడని అన్నారు. దేవుని జననం మానవ జాతికి గర్వకారణమైన జననం, శాశ్వత ఉనికి గల జననం, దైవిక జననం అని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ క్రైస్తవులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. దేవుని కృప వచ్చే క్రిస్టమస్ పండుగ వరకు అందరిపై ఉండాలని, దేవుడు అందరిని చల్లగా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ చైర్మన్ సంపత్ కుమార్, సెక్రటరీ విజయకుమార్, కార్యవర్గ సభ్యులు, నాగర్ కర్నూల్ డి.యస్.పి బుర్రి. శ్రీనివాస్ యాదవ్ ,క్రైస్తవులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్ బస్ బోల్తా

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షించారు. విద్యార్థినిలకు షాద్‌నగర్ పట్టణంలో గల బుగ్గారెడ్డి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స అందించి వారికి భోజనం చేయించి పండ్లు అందించి వారి స్వస్థలాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించి వారిని పంపించడం జరిగింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని డాక్టర్లతో నిర్ధారించుకున్న తర్వాత వారిని వారి స్వస్థలాలకు పంపించినట్లు రెవెన్యూ అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఆర్.టి.ఓ రఘు వారికి వాహనం ఏర్పాటు చేసి పంపించారు. బాలానగర్ మండలంలోని మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తా వద్ద సర్ఫ్ కంపెనీ సమీపంలో శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. నారాయణపేట జిల్లా మరికల్ గ్రామానికి చెందిన మణికంఠ ప్రైవేటు కళాశాల విద్యార్థులు, అదే గ్రామానికి చెందిన రిషి హై స్కూల్ బస్సులో హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ముందుగా వెళ్తున్నవాహనాన్ని తప్పించబోయేక్రమంలోడ్రైవర్ అదుపు తప్పడంతో బస్సు రోడ్డుపై బోల్తా పడింది. బస్సులో మొత్తం 47 మంది విద్యార్థులు ఉండగా, పలువురికి స్వల్పగాయాలు అయ్యాయి. స్వల్పంగా గాయపడిన 6 గురు విద్యార్థులను వెంటనే షాద్ నగర్ బుగ్గారెడ్డి తరలించి చికిత్స అందించారు.

## ఆవుల బాలానందం ఆశయాలు కొనసాగించాలి - తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్



**పాలమూరు సూర్య న్యూస్:** మాలల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన స్వర్గీయ ఆవుల బాలానందం ఆశయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్ అన్నారు. గురువారం భాగ్యరెడ్డి వర్మ అవార్డు గ్రహీత స్వర్గీయ ఆవుల బాలానందం జయంతిని ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల బాల ఆనందం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం బండి రమాకాంత్ మాట్లాడుతూ జాతి అభివృద్ధికి, సంఘ నిర్మాణం కోసం, ఉద్యోగాన్ని వదులుకొని మాల జాతిని ఏకతాటిపైకి తెచ్చిన గొప్ప మహానుభావుడి అడుగుజాడలో మనం నడిచినప్పుడే బాలనాదంకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం సలహాదారులు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి పవన్, కార్యవర్గ సభ్యులు అశోక్ కుమార్, మనోహర్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి - రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి




**చారకొండ, సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ని స్థానిక పోలీస్ స్టేషన్ ను కల్వకుర్తి డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి కి వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఎస్పీ సై రెడ్డి వెంకట్ రెడ్డి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని పరిశీలించి మొక్కలు నాటారు. అంతకముందు రికార్డులు పరిశీలించారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుళ్లు సురేష్ గౌడ్, ఎ. ప్రశాంత్ కు డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి రివార్డు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ ఐ పి. వీరబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయిజలో భారీ రక్తదాన శిబిరం : 150 యూనిట్ల రక్తం సేకరణ

### అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఘన నివాళి







**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం అత్యంత విజయవంతమైంది. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున తరలివచ్చి 150 యూనిట్ల రక్తాన్ని విరాళంగా ఇచ్చారు. రావుల రవీంద్రనాథ్ రెడ్డి ఈ సందర్భంగా రావుల రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలకు నిలువుటద్దం అటల్ బిహారీ వాజ్‌పేయి అని, ఆయన జయంతి రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కొనియాడారు. గత తొమ్మిదేళ్లుగా నిరంతరంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, ఇప్పటి వరకు 1500 యూనిట్లపైగా రక్తాన్ని సేకరించి ఎందరో ప్రాణాలను కాపాడిన ఎస్. రామచంద్రారెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రక్తదాతలకు ఘన సత్కారం సమాజ సేవలో భాగంగా అనేకమార్లు రక్తదానం చేసిన పలువురు ప్రముఖులను ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. భరత్ రెడ్డి (53 సార్లు) , సి. రాజశేఖర్ (50 సార్లు) , కంపాటి భగత్ రెడ్డి (47 సార్లు) భీమేశ్వర్ రెడ్డి (46 సార్లు) వీరి స్ఫూర్తిని కొనియాడుతూ రావుల రవీంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాల్గొన్న ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు తపాలా రామాంజనేయులు, నేతలు కేకే రెడ్డి, అక్కల రమాదేవి, భారతి, దేవదాసు, నర్సింహా, భీమ్సేన్ రావు, నాగేశ్వర్ రెడ్డి, సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, మురళి, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు డి.ఎం.డి తాహేర్, మల్లికార్జున పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు,ఆదర్శ నాయకుడు- అటల్ బిహారీ వాజ్ పేయి : బీజేపీ రాష్ట్ర నాయకులు - జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యప్పు రెడ్డి



**గద్వాల సూర్య న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో అయ్యప్పు రెడ్డి నివాసంలోని వారి కార్యాలయంలో మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి 101వ, జయంతోత్సవాన్ని పురస్కరించుకొని వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్పు రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో సుపరిపాలనకు మార్గదర్శనం చేసిన వ్యక్తి వాజ్పేయి, ఆయన ఐదేళ్లపాటు ప్రధానమంత్రిగా కొనసాగిన తొలి కాంగ్రెసేతర రాజకీయవేత ప్రజా సంక్షేమంపై శ్రద్ధ దేశభద్రతపై రాజీలేని విధానంతో పాటు సంస్కరణల విషయంలో పూర్తి నిబద్ధతతో దేశాన్ని పాలించారు. సంకీర్ణ ప్రభుత్వాని నడుపుతూనే వివిధ రంగాలలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు దేశాఅభివృద్ధికి బాటలు వేశాయి, వాజ్పేయి హయాంలో అంతర్జాతీయ ఒత్తిడులను లెక్కచేయకుండా భారతదేశం అణు పరీక్షలను నిర్వహించింది. మొట్టమొదటిసారిగా గ్రామీణ భారత అభివృద్ధిని కేంద్రంగా పెట్టుకుని "ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన"అనే బృహత్తరమైన పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం మన భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం కూడా "వికాసితాభారత్ - 2047" నాటికి ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యాన్ని వాజ్పేయి నుంచి ప్రేరణ పొందింది అని ఆయన ఆలోచనలు ఆదర్శాలు సిద్ధాంతాలను అనుసరించి వేగవంతమైన అభివృద్ధి దిశాగా దేశాన్ని నడిపిస్తుందని తెలుపుతూ మన భారత ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయికి ఘన నివాళులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా మాజీ కౌన్సిల్ మెంబర్ కందూరి కృష్ణకాంత్, యువ మోర్చా నాయకులు మహేష్ నాయుడు,శరత్, పరుశురాం,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు మారు పేరు వాజ్ పేయి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** సుపరిపాలనకు మారు పేరు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డిలు అన్నారు.వాజ్ పాయ్ 101వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి,వారి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్బంగా వాజ్ పాయ్ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.అమెరికా బెదిరింపులకు గురి చేసిన పోఖ్రాన్ అణు బాంబు పరీక్షలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కల్పన,మాజీ ఉపాధ్యక్షులు కుమారస్వామి, సీతారాములు,ఆర్ వెంకటేశ్వర రెడ్డి ,సుమిత్రమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా ప్రధాన మాజీ ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్,జిల్లా కార్యదర్శులు సురేందర్,మనీ వర్ధన్ సాగర్,పట్టణ మాజీ అధ్యక్షులు బచ్చు , నాగర్ కర్నూల్ పార్లమెంట్ మాజీ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, పట్టణ కార్యదర్శి నవీన్,ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు రవి,ఉందేకోటి అంజి, శ్రీకాంత్,పవన్,కడమంచి శివ,చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు



**పెద్దకొత్తపల్లి, సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారతదేశ పౌరుషాన్ని, పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ధీరోదాత్తుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అని నేతలు కొనియాడారు. పోఖ్రాన్ అణు పరీక్షలతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు, సుపరిపాలనకు నిలువెత్తు నిదర్శనం వాజ్‌పేయి గారని పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన మహానాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాజకీయాల్లో విలువలు, నైతికత, దేశభక్తిని ప్రతిబింబించిన గొప్ప నాయకుడు వాజ్‌పేయి గారని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ దేశ సేవకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అటల్ జీకి నివాళులు అర్పించారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుక



**వంగూరు సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశ పౌరుషాన్ని పరక్రమాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ధీరుడు అటల్ బిహారీ వాజ్ పేయ్ అని కొనియాడారు. సుపరిపాలనకు నిలువెత్తు నిదర్శనం వాజ్ పేయ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఆనంద్ రెడ్డి ప్రధానకార్యదర్శి జగన్మోహన్ రెడ్డి నవీన్ రెడ్డి సంతు యాదవ్ వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల



**సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో గొర్రెలు%-%మేకలకు సామూహిక ఉచిత నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమలా బాయ్, , గొర్రెల కాపరులు మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖకు చెందిన టి. గంగరాజు (%ూూూ%) మాట్లాడుతూ, నట్టల నివారణ మందులు త్రాపించడం వల్ల గొర్రెలు, మేకలలో జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు బరువు పెరుగుదల, పాల ఉత్పత్తి పెరుగుదల, వ్యాధుల నిరోధక శక్తి బలపడుతుందని తెలిపారు. నట్టల వల్ల కలిగే రక్తహీనత, బలహీనత వంటి సమస్యలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజు %- ూా%, మద్దిలేటి, గోపాల్ , నవీన్ సింగ్, శ్రీనివాస్ గౌడ్, గొర్రెల కాపరులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన వంకేశ్వరం సర్పంచ్ బొమ్మనపల్లి మౌనిక



**పదర. సూర్య న్యూస్ :** పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు వంకేశ్వరం గ్రామ సర్పంచ్ బొమ్మనపల్లి మౌనిక సాంఘిక సంక్షేమ వసతి గృహానికి మంజూరు చేసిన. ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్. స్వెటర్స్. క్యాప్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని. ఫస్ట్ ర్యాంకు సాధించాలని అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పంపించేసిన స్టడీ మెటీరియల్ సద్విని చేసుకొని 100% ఉత్తీర్ణత సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయలక్ష్మి. హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు ఎనుపోతుల అనిల్ కుమార్. మాజీ జెడ్పిటిసి గోపాల్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీలో పాల్గొన్న సర్పంచ్



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో మేకలు గొర్రెల నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ ఖాజా బేగం అన్వర్ పాల్గొనీ నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. గొర్రెల, మేకల పెంపకం దారులు మూగజీవాల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునేందుకుగాను ఉచిత నట్టల నివారణ మందులను, వ్యాక్సిన్ లను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యం యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు ఆంజనేయులు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఉషా రావు, ఆఫీస్ సబార్డినేట్ రాములు, మాజీ డైరెక్టర్ నరహరి గౌడ్, శివయ్య, శ్రీనివాసులు, రామ్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రావణి, పృథ్వీరాజ్, స్వామి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి



**మల్దకల్ సూర్య న్యూస్:** వనపర్తి ప్రిన్సిపల్ సబ్ కోర్టు జడ్జి కళా అర్చన గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పనికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

# షెడ్యూల్డ్ తెగల విద్యార్థులు ఉపకారవేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్టి ప్రీ%-%మెట్రిక్ స్కాలర్‌షిప్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న %ూ% ప్రీ%-%మెట్రిక్ స్కాలర్‌షిప్ 2025%-%26 కు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాలలలో చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ తెగల విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 5వ నుండి 8వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులకు న్యూ స్కీమ్, 9వ మరియు 10వ తరగతి గిరిజన విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన పథకం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఒక విద్యా సంవత్సరానికి ఉపకార వేతనాలు 5వ%-%8వ తరగతి చదువుతున్న బాలికలకు ?1500/- 5వ%-%8వ తరగతి చదువుతున్న బాలులకు %- ?1000/- %9వ %ు% 10వ తరగతి డే స్కాలర్‌లకు ?2250/- ఉపకార వేతనాలు పొందేలా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసుకోవడానికి %ఙూూూ% వెబ్‌సైట్ అందుబాటులో ఉందని, అర్హులైన విద్యార్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుకు కావలసిన పత్రాలు ఫోటో, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (జిరాక్స్), ఆదాయ ధృవీకరణ పత్రం (ఒరిజినల్). విద్యార్థుల తల్లిదండ్రులు అవసరమైన ధృవపత్రాలను తమ తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సకాలంలో అందజేయాలని కలెక్టర్ కోరారు. %ఙూూూ% ద్వారా పూర్తి చేసిన దరఖాస్తులను మంజూరు నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు, %ఖీ%-27, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నాగం తిరుపతిరెడ్డి జన్మదిన సందర్భంగా విజన్ ఇండియా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**రేవల్లి సూర్య న్యూస్ :** రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకుడు,విజన్ ఇండియా అధినేత డా నాగం తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యుల సమక్షంలో హైదరాబాద్ విజన్ ఇండియా కార్యాలయం లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరై,డా నాగం తిరుపతి రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ వేడుకలో భాగంగా నాగం తిరుపతి రెడ్డి కార్యాలయం రూపొందించిన విజన్ ఇండియా డైరీ, 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి దంపతులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో మాజి ఎంపీపీ సేనాపతి, మాజీ జడ్పిటిసి భీమన్న, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మండల బి ఆర్ ఎస్ నాయకులు ఎన్ ప్రతాప్ రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి,డి శివరాం రెడ్డి,జె నారాయణ,వై చంద్రయ్య, శేఖర్ రెడ్డి, తిరుపతయ్య లతో పాటు పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు,నాగపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెలవులు వస్తే చాలు హాస్టల్‌లో విద్యార్థులు ఉండరు

### - అందుబాటులో లేని హాస్టల్ వార్డెన్



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** సెలవులు వస్తే చాలు సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లో. విద్యార్థులే ఉండరు. ఒక్కరోజు సెలవు వచ్చిన హాస్టల్లో విద్యార్థులు ఖాళీఐ హాస్టల్ ప్రశాంతంగా నిద్ర వస్తుంది. వివరాల్లోకి వెళితే.. ఉండవెల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో సుమారు 120 మంది విద్యార్థులు ఉన్నట్లు ఐదు నుంచి 10 తరగతి విద్యార్థులు చదువుకుంటు న్నట్లు అధికారులు ద్వారా వెల్లడైంది. హాస్టల్లోని విద్యార్థులు ఒకరోజు సెలవు వచ్చిన హాస్టల్లో ఒక్కరు కూడా ఉండకుండా. భోజనాలు శూన్యం వర్కర్లు ఖాళీ హాస్టల్ వార్డెన్ ఆచూకీ తెలియదు. ఈ దుస్థితి నిత్యం సెలవు ఉన్నప్పుడల్లా కొనసాగుతుంది. అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టలు. సరైన వసతులు లేకపోవడం వలన సెలవులు వచ్చినప్పుడల్లా విద్యార్థులు ఇండ్లకు వెళ్లి చదువుకునే పరిస్థితులు ఇక్కడ విద్యార్థులకు ఏర్పడుతున్నాయి. గురువారము క్రిస్మస్ సందర్భంగా హాస్టల్లో ఒక్కరు కూడా విద్యార్థులు లేకపోవడంతో హాస్టల్లో మూసుకొని వర్కర్లు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం లక్షల రూపాయల ఖర్చు పెడుతున్న. అరకొర వసతులు ఇబ్బందుల మధ్యన విద్యార్థులు ఉండలేక సొంత నివాసాలకు వెళ్లి ఉండే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఉండవెల్లి సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లోనూ. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన హాస్టల్ పరిస్థితులు ఆడింది ఆట పాడింది పాట లాగా మారింది. పరిస్థితులు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో విద్యార్థులు దుర్భరస్థితిలో కొట్టుమిట్టుతో ఉండే పరిస్థితులు కొనసాగుతున్నాయి.

# అయిజలో ఐదేళ్ల బాలికపై కోతుల దాడి.. తీవ్ర గాయాలు

### - పండుగ పూట చిన్నారికి కన్నీళ్లు.. ఆసుపత్రిలో చికిత్స
### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ పట్టణ కేంద్రంలో కోతుల స్వైరవిహారం హద్దులు దాటుతోంది. నిన్నమొన్నటి వరకు ఆహారం కోసం ఇళ్లపై పడ్డ వానర సైన్యం, ఇప్పుడు నేరుగా పసిపిల్లల ప్రాణాల మీదకు వస్తోంది. తాజాగా పట్టణంలోని 3వ వార్డు ఎస్సీ కాలనీ లోని మారెమ్మ గుడి ప్రాంతంలో చోటుచేసుకున్న ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. మారెమ్మ గుడి పరిసరాల్లో ఆడుకుంటున్న ఒక ఐదేళ్ల బాలికపై కోతులు ఒక్కసారిగా విరుచుకు పడ్డాయి. చిన్నారి అని కూడా చూడకుండా ఆమెపై పంజా విసిరి, విచక్షణారహితంగా కరవడంతో ఆ బాలిక కేకలు వేస్తూ విలవిలాడిపోయింది. గమనించిన స్థానికులు కోతులను తరిమికొట్టి, రక్తమోడుతున్న ఆ చిన్నారిని హుటాహుటిన వైద్యశాలకు తరలించారు.

గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో వైద్యులు ఆమెకు కుట్లు వేసి చికిత్స అందించారు. పండుగ పూట ఆడుకోవాల్సిన ఆ పసిబిడ్డ గాయాలతో ఆసుపత్రి పాలవ్వడం చూసి స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. అయిజలో కోతుల బెడద ఇంతలా ఉన్నా అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. “ఈ పాపం ఎవరిది? చోద్యం చూస్తున్న అధికారులదా.. లేక అధికారులతో పని చేయించలేని ప్రజాప్రతినిధులదా?” అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. గతంలోనే అనేకమార్లు విన్నవించినా, పట్టణ అధికారులు కానీ, అటవీ శాఖ వారు కానీ కోతులను పట్టుకోవడానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి, తక్షణమే కోతులను బంధించి అడవులకు తరలించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు మొద్దునిద్ర వీడతారా లేక మరిన్ని ప్రాణాలు ప్రమాదంలో పడే వరకు వేచి చూస్తారా అని ప్రజలు మండిపడుతున్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు

### మండల పూజకు ముస్తాబు అయిన అయ్యప్ప ఆలయం



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి అయ్యప్ప ఆలయంలో శుక్రవారం జరిగే మండల పూజకు అయ్యప్ప ఆలయం ముస్తాబు అయ్యింది.ఉత్సవంలో భాగంగా స్వామి వారి ఆభరణాలు ఆలయ ప్రధాన కార్యదర్శి చీర్లకృష్ణ సాగర్ గురుస్వామి ఎత్తుకొని ఊరేగింపు రామాలయం నుండి పురవీధుల గుండా కొనసాగి స్వామి వారి సన్నిధికి చేరుకున్నారు.అయ్యప్ప స్వాములు,భక్తులు పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అధ్యక్షులు ముత్తకృష్ణ గురుస్వామి,కోశాధికారి పాపిరెడ్డి,ప్రచార కార్యదర్శి. నరేందర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మండల పూజ అత్యంత భక్తిశ్రద్ధలతో, దేదీప్యమానంగా నిర్వహించబడతాయని భక్తులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు : చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** నవాబుపేట మండలంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నవాబుపేట మండల కేంద్రంలో, పోమాల, దయా పంతులపల్లి, కొండాపూర్, మల్లారెడ్డిపల్లి, కూచూర్, ఇప్పటూర్ గ్రామాలలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు దైవభక్తి గీతాలు,కీర్తనలు ఆలపించారు.ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు.చర్చిలలో కేకులు కట్ చేసి,ఆనందంగా క్రిస్మస్ ను జరుపుకున్నారు.మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన బొల్లారం టిఆర్ఎస్ నాయకులు



**వీపనగండ్ల సూర్యన్యూస్:** మండల పరిధిలోనీ కొర్ల కుంట గ్రామానికి చెందిన నూతన గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన పానుగంటి శ్రీదే వి, కమలేశ్వర రావుసర్పంచ్‌గా గెలిచిన సంద ర్భంగా వీపనగండ్ల మం డల బొల్లారం గ్రామ టిఆర్ఎస్ నాయకులు వారిని పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బొల్లారం గ్రామ టిఆర్ఎస్ నాయకులు కావలి సాయి బాబు,మంగదొడ్డి రాముడు, జల్లెల రుద్రయ్య, యండి మతిన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వచ్చేనెల 2నుండి యన్మనగండ్లలో సంత




**నవాబుపేట్ సూర్యన్యూస్:** వచ్చేనెల 2వ,తేదీ (శుక్రవారం) నుండి మండలంలోని యన్మనగండ్లలో సంత నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం గ్రామంలోని చౌడమ్మ అమ్మవారి గుడి ముందు ప్రాంగణంలో సంత నిర్వహిస్తామని. ఈ సంత వల్ల ప్రజలకు అవసరమయ్యే పరిశుభ్రమైన కూరగాయలన్నీ లభించే అవకాశం ఉంటుందని. ఈ అవకాశాన్ని మండలంలోని కూరగాయల విక్రయదారులు, కొనుగోలుదారులు, ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.

# ఘనంగా క్రిస్మస్, అయ్యప్ప పడిపూజ కార్యక్రమం

### - హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని చర్చిలలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలు చర్చిలలో కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ఎంబి చర్చివద్ద రూ. ఐదులక్షలతో నిర్మించిన ప్రహరీ గోడ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే అన్నారు,





అనంతరం పట్టణంలో గల అయ్యప్ప దేవాలయం వద్ద నిర్వహించిన అయ్యప్పపడిపూజ కార్యక్రమంలోఎమ్మెల్యే పాల్గొని తీర్థప్రసాదా లు తీసుకున్నారు, దైవ మార్గం సన్మార్గమని ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని సూచించారు, దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా బ్రహ్మకుమారీస్ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, జిల్లెల్ల రాములు, రమ కాంత్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, సురేందర్ రెడ్డి, జీడిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, గుండ్లగుంటపల్లి సర్పంచ్ రమేష్ నాయక్, యువ నాయకులు సంతు యాదవ్, రవి గౌడ్, పడకంటి వెంకటేష్, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు ఉన్నారు.

# ఓట్లు వేసిన జనానికి రుణపడి ఉంటా - గ్రామ అభివృద్ధికై

**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామం సర్పంచ్ గా ఎన్నికైన మరుక్షణమే గ్రామ అభివృద్ధికి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న గ్రామ సర్పంచ్ ఉడుతల భాస్కర్. గ్రామంలో బస్ స్టాప్ దగ్గర నుండి గూడెం రోడ్డు కు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో బాటసారిలు వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతుండడంతో తన సొంత ఖర్చుతో జెసిబిని ఏర్పాటు చేసి కంపచెట్లను తొలగించడం జరిగింది. అదేవిధంగా గ్రామ విధులు పురవీధుల గుండా ఉన్న చెత్తను సైతం తీసివేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించడం జరిగింది. తక్షణమే గ్రామ పురవీధులలో కంపచెట్లు ఉండడం వెంటనే తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి చెప్పడం జరిగింది.



# నూతన గ్రామ సర్పంచ్‌లను సన్మానించిన బీసీ కులాల ఐక్యవేదిక సభ్యులు

**కొత్తకోట రూరల్ సూర్య:** వనపర్తి జిల్లా, కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులను ఘనంగా సన్మానించిన బీసీ కులాల ఐక్యవేదిక సభ్యులు. స్థానికసంస్థల ఎన్నికల ఫలితాలలో భాగంగా నూతనంగా సర్పంచులుగా ప్రమాణ స్వీకారాలు చేసిన శ్రీ రామకృష్ణ ముదిరాజ్ (నిర్వేన్ గ్రామ సర్పంచ్) శ్రీమతి నీరజ మేడమ్ (పాలెం గ్రామ సర్పంచ్) సత్య నారాయణ (ప్రభుత్వ ఉపాధ్యాయులు) %ు% వార్డు సభ్యులు సంద గౌతమ్ శ్రీ ముంత రామచంద్రయ్య యాదవ్ (కనిమెట్ట గ్రామ సర్పంచ్) వార్డు సభ్యులు శ్రీమతి శిరీష సాయులు (కానాయపల్లి గ్రామ సర్పంచ్) శ్రీమతియం డి సమీన్ యండి ముస్తఫా (సంకిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్) లను శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ యాదవ్ మాట్లాడుతూ రానున్న మండలపరిషత్ ఎన్నికల్లో జనరల్ స్థానాలను కూడా బీసీలు కైవసం చేసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ కొత్తకోట మండల జేఏసీ నాయకులు కొత్త గంగాధర్ ముదిరాజ్, శ్రీ రాములు ముదిరాజ్, టి జి మహేష్ ముదిరాజ్, నత్తి సుధాకర్ మహారాజ్,




గట్టు యాదవ్, విజయ్ కుమార్, శివశంకర్ యాదవ్, రామకృష్ణ యాదవ్, ఉల్లేకాని వెంకటేష్ యాదవ్, గడ్డుల నాగరాజు యాదవ్, యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యపై ఫోకస్

### - గ్రామ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తా.

### సర్పంచ్ అంకు నారమ్మ గోపాల్



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని పోల్కంపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన అంకు నారమ్మ గోపాల్ గెలిచిన వెంటనే గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యపై దృష్టి సాధించారు. గురువారం గ్రామంలోని ఒకటో వార్డు రెండో వార్డులో గల బోరుబావులకు కొత్తగా మోటార్లు బిగించి మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలసంక్షేమ కోసం ప్రత్యేకమైన చొరవ తీసుకుంటానని గ్రామంలో ఏ సమస్య వచ్చినా పార్టీలకు అతీతంగా పరిష్కారం చేసుకుందామన్నారు. నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి గ్రామ అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకు సురేందర్ భాస్కర్ రెడ్డి బూదురు సాయన్న అంకు ఎల్లయ్య పెద్ద జంగయ్య తాడెం రవి బత్తుల వెంకటయ్య యాదవ్ శీను యాదవ్ నరేందర్ గౌడ్ రవీందర్ నిజాముద్దీన్ అంకు సత్యమయ్య కేశముని కేశమౌని సాయికుమార్ ఆంజనేయులు చాన్ పలాక్ కేశ మౌని బాలస్వామి గాడ్ లింగం మల్లయ్య మెకానిక్ నాగరాజు నరేందర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి : డాక్టర్ కాకర్ల



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట డిసెంబర్ 25:గ్రామాభివృద్ధికి అంకిత భావంతో పని చేయాలనీ అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య అన్నారు. గురువారం నారాయణపేట మండలం పేరపళ్ళ నూతన సర్పంచ్ ఆంజనేయులును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నూతన సర్పంచులు కృషి చేయాలని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు వారు ప్రయత్నించాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాక ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలిచే విధంగా వారు ప్రయత్నించాలని ఆయన కోరారు. సన్మానం కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్ గురు స్వామి వెంకటప్ప లక్ష్మప్ప సాలె బాలరాజ్ కానగడ్డ బాలరాజ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గీతారానికి ఘనంగా సన్మానం




**నవాబుపేట్ సూర్యన్యూస్:** నవాబుపేట నూతన సర్పంచిగా ఎన్నికైన గీతారాణిని గురువారం హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందసభలో, సర్పంచి తోపాటు నవాబుపేట వ్యాపారుల సంఘం అధ్యక్షులు సుధాకర్ చారిని ఘనంగా సన్మానించడం జరిగింది.

## కబడ్డీ క్రీడాకారులకు జెర్సీ, షూ కిట్టు లను పంపిణీ - సర్పంచ్ అల్వాల శిరీష, రాజశేఖర్ రెడ్డి





**మల్దకల్ సూర్య న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో గురువారం కబడ్డీ శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు జెర్సీ,షూ కిట్టు లను గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష, రాజశేఖర్ రెడ్డి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ: క్రీడాకారులకు తన వంతు సాయం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. చిన్నతనంలో విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించి మంచి నడవడికతో, పుట్టిన గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శిరీష రాజశేఖర్ రెడ్డి సూచించారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్టమస్ పండుగ వేడుకలు నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేసిన సూర్యచంద్ర పౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి



మరికల్ సూర్య న్యూస్: మరికల్ పట్టణ కేంద్రంలో క్రైస్తవ సోదరులు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరికల్ పట్టణంలోని రాయచూర్ వెళ్లే రహదారిలో ఉన్నటువంటి ఆక్సఫొర్డ్ స్కూల్ వెనక ఉన్న మరికల్ చర్చిలో చర్చి ఫాదర్ అయిన రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్.సూర్య మోహన్ రెడ్డి గ్రామ సర్పంచి గూప చెన్నయ్య హాజరయ్యారు. ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన వారికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి -167 రోడ్డు నుండి చర్చి వరకు మొదట మొరం రోడ్డు నిర్మాణం చేపట్టి తదనంతర కాలంలో సిసి రోడ్డు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి గోరె ఖాజా.నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఓబిసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య. మరికల్ మండల అధ్యక్షుడు బెలగంది వీరన్న.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచరి హరీష్ కుమార్. మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టైసన్ రఘు, రాఘవేందర్, జంగిడి రవి, కుర్వ రఘు, కుర్వ జోగు మల్లేష్, చర్చి నిర్వాహకులు ముత్యాలు, శివయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అయిజలో క్రిస్మస సందర్భంగా పూర్వ విద్యార్థులు పండ్లు పంపిణీ



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ హాస్పిటల్స్ లో మరియు యాచకులకు, అనాథలకు, యేసుక్రీస్తు పుట్టిన (క్రిస్మస్) పర్వదినాన్ని పురస్కరించుకుని పండ్లు,బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగింది. గురువారం యేసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా అయిజ జెడ్.పీ.హెచ్.ఎస్ 10వ తరగతి 2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అయిజలోని హాస్పిటల్స్ నందు రోగులకు, రోగుల సహాయకులకు మరియు అయిజ పరిసరాల్లో ఉన్న యాచకులకు, అనాథలకు పండ్లు, బెడ్లు అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇలా ప్రతి క్రిస్మస్‌కు పేదలకు సహాయం చేస్తున్నాము. మేము మొదలు పెట్టి సుమారు ఇది 8వ సారి ఇలా చేయడం జరిగింది ఇంకా చేస్తాము అని తెలిపారు. లోకరాజు ఏఈఓ మాట్లాడుతు ప్రతి ఒక్కరూ ఇలా ఒకరికొకరు యేసు క్రీస్తు లాగా (యేసుక్రీస్తు లేని వారికి ఎలాగైతే సహాయం చేశారో అలాగే) మనం కూడా ఇతరులకు సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చంటి,నక్క చంద్రశేఖర్, లోకరాజు ఏఈఓ, అభినయ్ కార్గిల్ లాయర్, ప్రేమరాజు, యాపదిన్నె, భాష, దేవదానం, రాజు, నక్క ప్రవీణ్, మహేష్, ప్రసాద్, రాజేష్, జాషువా మొదలగు వారు ఉన్నారు.

## అటల్ బిహారీ వాజుపేయ్ 101వ జయంతి నిర్వహించిన బీజేపీ నాయకులు



**రేవల్లి సూర్య న్యూస్ :** భారతరత్న అటల్ బిహారీ వాజుపేయ్ 101వ జయంతి సందర్భంగా నాగపూర్ గ్రామంలో అటల్ బిహారీ వాజుపేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు అటల్ బిహారీ వాజుపేయ్ దేశానికీ చేసిన సేవల గురించి కొనియాడారు. అనంతరం జిల్లా కౌన్సిల్ సభ్యుడు మాచర్ల అజేయ్ గౌడ్ మాట్లాడుతు అటల్ బిహారీ వాజుపేయ్ భారతావని యొక్క రాజనీతజ్ఞుడు, అజాతశత్రువు,భావకవి అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి నవ భారతానికి పునాది వేశాడు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశంలో అనేక జాతీయ రహదారులు నిర్మించారు. భారతదేశ శక్తిని ప్రపంచ దేశాల సరసననిలబెట్టడానికి ప్రోకన్ అణు పరీక్షలు చేసి భారతదేశా అణుశక్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారు. భారతదేశం ఎవరికీ తలవంచదని చాటి చెప్పారు. ఒకే ఒక ఓటుతో పార్లమెంట్ లో ప్రభుత్వం విగిపోయినప్పుడు కూడా సహనం కోల్పోకుండా ఈ ఓటమి తో యావత్ భారతదేశం పునర్నిర్మణలో మళ్లీ జెండా ఎగర వేస్తామని అన్నాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు అజయ్ గౌడ్ తో పాటు బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఒగ్గు. పరశురాం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎక్కే జములు, బూత్ అధ్యక్షులు డి.మల్లయ్య, కె. శ్రీశైలం, బేని.రాము, జగత్ రెడ్డి, డి. రామకృష్ణ, డి. రాము పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజపేయ్ జయంతి వేడుకలు



**అమరచింత, సూర్య న్యూస్:** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ 101వ జయంతి వేడుకలను అమరచింత మండల కేంద్రంలో గురువారం బిజెపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు మంగళ లావణ్య అంజన్, రూరల్ అధ్యక్షుడు మల్లారెడ్డి, నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు మెర్వరాజు లు అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వాజ్పేయి దేశ సేవకు అంకితమై దేశ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహా నాయకుడు అని కొనియాడారూ. పరిపాలన రంగంలో భారతదేశంలో ఎన్నో అద్భుతాలు సృష్టించి దేశ పురోగతికి వాజ్పేయి కృషిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారతదేశంలో స్వర్ణ చతుర్భుజి రోడ్డు నిర్మాణాలను,అణు క్షిపణి రంగంలో పురోగతి సాధించడం, అవినీతి లేని ప్రజా పరిపాలనను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం వాజ్పేయి పుట్టినరోజును డిసెంబర్ 25 తేదీని సుపరిపాలన దినోత్సవం గా భారత ప్రభుత్వం ప్రకటించిందని వారు తెలిపారు. మాజీ ప్రధానమంత్రి వాజ్పేయి అడుగుజాడల్లో నడవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు కురువ హరీష్, మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు నరాల నారాయణ, విజయ్ యాదవ్, రాకేశ్ శెట్టి,క్యామా భరత్, శ్రీనివాస్ యాదవ్, తిరుమల నరసింహ, కుమ్మరి శీను, స్వాగత్ నరసింహ, వేద విష్ణు బీజేవైఎం నాయకులు సాయి, సందీప్, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
26 డిసెంబర్ 2025

## రైతు మృతి పై వదంతులు వ్యాపింప చేయకండి : కలెక్టర్

**గద్వాల్ సూర్య న్యూస్:** జిల్లాలోని మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామం రైతు వేదిక వద్ద బుధవారం మధ్యాహ్నం ఉండవల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన రైతు జమ్మన్న వృద్ధాప్య, రక్తపోటు కారణంగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందితే దీనిపై పలు వదంతులను వ్యాపింపచేయడం తగదని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని మీడియాల్లో రైతు మృతిపై వచ్చిన వార్తలపై కలెక్టర్ స్పందిస్తూ జమ్మన్న పండించిన 23 క్వింటాళ్లతో పాటు ఆయన బంధువు రఘు 120 క్వింటాళ్ల మొక్కజొన్నను తీసుకొని ఈ నెల 20న మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి అతని బంధువు రఘు తీసుకువచ్చారన్నారు. మొక్కజొన్న తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కేంద్రం సమీపంలోనే ఎండబెట్టడం జరిగిందన్నారు. మొక్కజొన్న తేమ 14 శాతం ఉన్నప్పుడు ఈనెల 23న కేంద్రం ఇన్చార్జి కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు తర్వాత మొక్కజొన్న ధర చెల్లింపు కోసం బయోమెట్రిక్ లో వేలిముద్ర వివరాలు ఇవ్వాలని కేంద్రం నిర్వాహకులు రఘుకు తెలియజేశారన్నారు. దాంతో రఘు ఈనెల 24న బొంకూరు గ్రామం నుంచి జమ్మన్నను వెంటబెట్టుకొని కలుకుంట్ల గ్రామానికి మధ్యాహ్నం చేరుకున్నారన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద జమ్మన్న ఒక గంట సేపు మాత్రమే ఉండడం జరిగిందని, కానీ మీడియాలో జమ్మన్న నాలుగు రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉండాల్సి వచ్చిందనే వార్తల్లో వాస్తవం లేదన్నారు. బుధవారం బొంకూరు నుంచి కలుకుంట్ల రైతు వేదిక వద్దకు రాగానే జమ్మన్నకు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగిందన్నారు. వెంటనే మృతుడి బంధువులు అంబులెన్స్ పిలిపించి జమ్మన్న మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించారన్నారు. జమ్మన్నకు రక్తపోటు ఉండడంతో కొంతకాలంగా చికిత్స తీసుకుంటూ మందులు వాడుతున్నట్లు తెలిసిందని కలెక్టర్ తెలిపారు. జమ్మన్న మృతిపై పలు మీడియాలో వచ్చిన సమాచారం సరైనది కాదని పేర్కొన్నారు.

## అప్పుల బాధతో మనస్థాపం చెంది వ్యక్తి మృతి



**మదనపురం సూర్య: :** మదనాపురం మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలో ఉంద్యాల గ్రామం చిన్నచింతకుంట మండలం, ప్రస్తుత నివాసం ఆత్మకూరు పట్టణం కి చెందిన మాల వినోద్ కుమార్ వయసు 28 సంవత్సరాలు కు అప్పులు ఎక్కువగా ఉన్నందున మనస్థాపం చెంది ఈరోజు తేదీ 24 12 2025 నాడు ఉదయం 6 గంటల సమయంలో కొత్తపల్లి బ్రిడ్జి వద్ద నీటిలోకి దూకి చనిపోయాడు. మృతుడికి భార్య మరియు ఒక కుమారుడు కలరు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతుడి శవంను శవ పరీక్ష కొరకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వనపర్తికి తరలించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్ సంగీత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ నూతన సర్పంచు సంగీత ఎల్ఐసి ఏజెంట్ మండికి ఆనంద్ రూపొందించిన ఎల్ఐసి నూతన క్యాలెండర్ను ఆమె గురువారం పంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్ ఆనంద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎల్ఐసి సంస్థ ద్వారా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఈ సంవత్సరం విద్యావేత్తగా నూతనంగా ఎంపికైన సర్పంచ్ సంగీత చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో గౌరవంగా ఉందని ఆయన అన్నారు అంతేకాకుండా ఈ ఎల్ఐసి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు అదేవిధంగా నూతన సర్పంచ్ సంగీత గ్రామస్తులకు ఎల్ఐసి చేయడం వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని గ్రామస్తులకు వివరించే విధంగా ఆమె కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఎల్ఐసి చేయడంతో నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ ఎల్ఐసి పాలసీని తీసుకొని మీ కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మణ్ తోపాటు వార్డు సభ్యులు గ్రామస్తులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ పూజారి పై దౌర దాస్టికం

**- పాలెం ఆంజనేయస్వామి ఆలయంలో పదేళ్లుగా పూజారిగా విధులు నిర్వహిస్తున్న పూజారి**

**- పూజ చేస్తున్న పూజారిపై వెంకటేశ్వర రెడ్డి దౌర్జన్యం**

**- బూతులు తిడుతూ శతగోపంతో దాడి**

**- దేవాలయం ముందర పూజారి భక్తులు ధర్నా**

**- నాగర్‌కర్నూల్ డీఎస్పీ హామీతో నిరసన విరమణ**







**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కె.వి.కె పక్కల గల ఆంజనేయ స్వామి ఆలయలో రోజు మాదిరిగా పూజలు నిర్వహిస్తున్న పూజారిపై ఓ వ్యక్తి బూతులు తిడుతూ శతగోపంతో దాడికి దిగిన సంఘటన మండల పరిధిలోని పాలెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది ఎందుకు సంబంధించి బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం పాలెం ఆంజనేయస్వామి ఆలయంలో గత పదిలుగా వెల్దండ సురేష్ శర్మ పూజారిగా విధులు నిర్వహిస్తున్నారు గురువారం కూడా ఆలయంలో పూజలు నిర్వహిస్తుండగా పాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి పూజలను అడ్డుకొని దౌర్జన్యానికి దిగాడని బాధితుడు వాపోయాడు ఈ స్థలం నాది అంటూ పూజారిపై నోటికి వచ్చిన బూతులు తిడుతూ అంతటితో ఆగకుండా పూజారి వద్ద భక్తులను ఆశీర్వదించడానికి ఉన్న శతగోపాన్ని గుంజుకొని పూజారి చాతి ముఖంపై పిడుగులు గుద్దాడని లోపల రక్తం కమిలిపోయేలా దాడి చేశాడని బాధితుడు తెలిపాడు గుడిలో పనిచేసే పనిమనిషి నరసమ్మ చూసి గట్టిగా కేకలు వేయడంతో వెంకటేశ్వర రెడ్డి అక్కడ నుండి జారుకున్నాడు విషయం తెలిసిన కొందరు గ్రామస్తులు ఆంజనేయ స్వామి భక్తులు సంఘటన స్థలానికి చేరుకొని విషయాన్ని బిజినపల్లి పోలీసులకు సమాచారం అందించారు అనంతరం ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా రోడ్డుపై భక్తులు బయటయించి పూజారిపై దాడికి పాల్పడిన దుండగుని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు వెంకటేశ్వర రెడ్డి పై అత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి హామీ ఇవ్వడంతో ధర్నాను విరమింపజేశారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపు కోవాలి : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలు శాంతి యుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ సూచించారు డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నారాయణపేట జిల్లాలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగ కుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించు కోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూ దదని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధం : నూతన సంవత్సర వేడుకల పేరుతో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటు చేయడం, డీజేలు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబ డినవని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ నిషేధాలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ పరమైన కఠిన చర్యలుతీసుకోవడంతో పాటు చట్టపరమైన శిక్షలు విధించబడతా యని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. కుటుంబంతో కలిసి ఇంట్లోనే వేడుకలు – యువత, తల్లిదండ్రు లకు సూచనలు : జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరపున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**అమరచింత,సూర్యన్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని రవీంద్ర నగర్ లో గురువారం శ్రీ హరి హరి పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని క్యామ భాస్కర్ గురు స్వామి స్వగృహంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. మాకం నరసింహులు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తి గీతాలతో కాలనీలో అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగింది. అయ్యప్ప స్వామికి అష్టోత్తరం అభిషేకం అనంతరం పడిపూజ నిర్వహించారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేసి అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురు స్వాములు అంజి గౌడ్, కురువ మహేందర్, మ్యాడం కృష్ణయ్య, కమలాకర్ గౌడ్, మంగలి శివయ్య, గంజి శంకర్, టి. రవికాంత్, పురుషోత్తం గౌడ్, కేశవులు గౌడు, జన్ను రాములు, విజయ్ యాదవ్ , కొంగరి కృష్ణమూర్తి, క్యామ వెంకటేష్ కే నాగేష్ , పోతు శ్రీధర్, తిరుమలి నరసింహ, సిలువరి నాగరాజు ,నామాల రవి, కె నాగేష్ , బి నవీన్, తిరుమలి ప్రవీణ్, పలువురు అయ్యప్ప స్వాములు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తండాల గ్రామపంచాయతీలకు 10 లక్షలు కేటాయించాలి

### - సీఎంకు, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ రాము నాయక్



**కోయిల్‌కొండ సూర్యన్యూస్:** ప్రభుత్వం మండలంలో ఉన్న గిరిజన తండాల గ్రామ పంచాయితీలకు 10 లక్షల రూపాయలు కేటాయించాలని రాజు నాయక్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ రాము నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచా యతీలుగా గుర్తించి 10 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలని ఆయన కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందుతున్నాయని ఆయన తెలియజేశారు. గత పాలకులు గిరిజన తండా గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించకుండా మేజర్ గ్రామపంచాయ తీలకే నిధులు ఎక్కువగా ఇచ్చిందని ఆయన తెలియజేశారు. గిరిజన తండా గ్రామపంచాయతీలకు 5 లక్షల రూపాయలు కేటాయించకుండా పది లక్షల రూపాయలు కేటాయిస్తే తాండాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలియజేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి ధన్యవాదాలు సర్పంచ్ తెలియజేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు : ఎమ్మెల్సీ ఎమ్మెల్యే విజయుడు హాజరు

**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఏసుప్రభు లోకం నుండి భూమి మీద తల్లి మరియ గర్భం నందు మానవ రూపంగా జన్మించి పాపక్షమాపణ నిమిత్తం వచ్చినట్లు బైబుల్లో ద్వారా తెలుస్తుంది. గురువారం ఏసుప్రభు జన్మదిన సందర్భంగా ప్రార్థన మందిరాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలతో క్రిస్టియన్లు ప్రార్థన సమావేశం చేరి ఏసుప్రభు యొక్క జననం గూర్చి ప్రత్యేక వాక్యం ద్వార పాస్టర్లు బోధించారు. ఈ వేడుకలు చర్చిల యందు ప్రత్యేక అలంకరణలతో ఆటలు పాటలు ప్రార్థన ద్వారా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపవాస ప్రార్థనలతో ఉదయం నుంచి రాత్రి దాకా అనేక కార్యక్రమాల ద్వారా నిర్వహించి భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేసినట్లు పాస్టర్లు పేర్కొన్నారు. 2000 సంవత్స క్రితం ఏసుప్రభు ఈ లోకానికి వచ్చినట్లు పాప క్షమాపణ నిమిత్తం సిలువలో తన రక్తాన్ని చిందించినట్లు వాక్యం ద్వారా బోధించారు.

## నాగం తిరుపతిరెడ్డి జన్మదినోత్సవంలో పాల్గొన్న బుద్ధారం గ్రామస్తులు



**గోపాలపేట సూర్య :** విజన్ గ్రూప్ సంస్థల చైర్మన్ నాగం తిరుపతిరెడ్డి జన్మదినోత్సవ వేడుకల్లో మండల పరిధిలోని బుద్ధారం గ్రామస్తులు పాల్గొన్నారు హైదరాబాద్ పట్టణం లోని మాదాపూర్ స్వగృహంలో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిల్ల కంటి రాజు ఎస్ శ్రావణ్ కుమార్ లచ్చ గౌడ్ కుర్మయ్య మన్సూర్ నరేందర్ లక్ష్మణ్ శ్రీనివాస్ రెడ్డి నాగరాజ్ సురేష్ నాయక్ నారాయణరావు నరేష్ నాయక్ తదితరులున్నారు.

## పనుల్లో వేగవంతం.... సమస్యలుంటే తక్షణ పరిష్కారం



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి పనుల్లో వేగవంతం పెంచారు. ఈ సందర్భంగా ఆయన వార్డు వార్డు కు తిరుగుతూ పారిశుద్ధ్య పనుల్లో వేగవంతం పెంచారు. ఎక్కడ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచిస్తున్నారు. పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పనుల్లో వేగవంతం పెంచి త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఎన్నో రోజులుగా బీసీ కాలనీలో మిషన్ భగీరథ లీకేజీలతో త్రాగునీటి సమస్య తలెత్తడంతో అట్టి సమస్య పరిష్కారానికి గల కారణాలను అన్వేషిస్తూ మిషన్ భగీరథ పనుల మరమ్మతులను చేయిస్తూ వేగవంతం పెంచారు. మండల కేంద్రంలో పారిశుద్ధ్యంతో పాటు త్రాగునీటి సమస్య సత్వరమే పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని పలు వార్డుల్లో చెత్తాచెదారం తొలగిస్తుండడంతో మండల ప్రజలు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి కృషి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐజ ఎంబీ బేతేలు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మదిన పర్వదినాన్ని పురస్కరించుకుని అయిజ పట్టణంలోని ఎంబీ బేతేలు సంఘం ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర దినం సందర్భంగా స్థానిక సంఘ కాపరి రెవ. ఎం. సిమోను మరియు ఎం. సుజాతమ్మ సంఘ సభ్యులందరికీ క్రీస్తు ప్రేమతో కూడిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ఆశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పండుగ శాంతి, కరుణ మరియు నిరీక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. సంఘంలోని వయోవృద్ధులకు, పెద్దమనుషులకు, మహిళలకు మరియు ఉద్యోగస్థులకు , శ్రమజీవులైన తాపీ మేస్త్రీలకు, యువతీ యువకులకు మరియు చిన్నారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా క్రీస్తుజన్మదిన శుభాకాంక్షలు మరియు దైవాశీస్సులు అందజేశారు. దేవుని కృపతో అందరి ఇళ్లలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సంఘ పెద్దలు మరియు భక్తులు పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## పొలికేపాడులో సంత ఏర్పాటు

**గోపాలపేట సూర్య :**మండల పరిధిలోని పోలికే పాడు గ్రామంలో 28వ తేదీ ఆదివారం రోజు నుండి కూరగాయల సంత ఏర్పాటు చేయనున్నట్లు గ్రామ కార్యదర్శి ఒక ప్రకటనలోతెలిపారు ఇప్పటినుండి ప్రతి ఆదివారం కూరగాయల సంత నిర్వహించబడదని తెలిపారు చుట్టూ గ్రామాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

## క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం



**లింగాల, మేజర్ న్యూస్ :** లోక రక్షకుడైన ఏసుక్రీస్తు రాకతో నిరుపేదల జీవితాలు మారాయని ఆయన పంచిన ప్రేమ, కరుణ, త్యాగం, సేవ శాంతి అందరికీ ఆచరణీయమని లింగాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈశ్వరమ్మ భర్త పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని చర్చిని సందర్శించే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ మార్గం, కష్టాల్లో ఉన్న వారికి చేయూత, మానవత్వం,సోదర భావం పెంపొందించాలని మనకు ఉపదేశిస్తుందని అన్నారు. క్రిస్మస్ పండుగ మీ జీవితాల్లో వెలుగులను తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుత్తి వెంకటయ్య, వెంకట్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షులు లక్ష్మణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మానవత్వంపై యువత పోరాడాలి కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరశురాములు



**తెలకపల్లి సూర్యన్యూస్:** సమానత్వ సమాజం కోసం యువత పోరాడాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులజాల పరశురాములు పిలుపు ఇచ్చారు, మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో గురువారం మన స్మృతి దహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడారు, మనస్మృర్తిని మట్టి పెట్టాల్సిన అవసరం ఉంది అని తెలిపారు, బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాల వల్ల మనుషులు మధ్య అసమానతలు స్థిర పరచబడతాయని చెప్పారు, వివిధ అంశాలు మాట్లాడారు, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, నాయకులు రామస్వామి, రాములు వెంకటయ్య రాజు కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలో ఆఫ్ సెంచరీ



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో భారతరత్న మాజీ ప్రధాని శ్రీఅటల్ బిహారి వాజ్పేయి జయంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో రాజోలి గ్రామానికి చెందిన ఈసి రాజశేఖర్ 50వ సారిరక్తదానం వేసి తన మానవత్వాన్ని చాటుకుంటూ అందరికి ఆదర్శంగా నిలిచారు ఈ సందర్భంగా బిజెపి రాజోలి మండల అధ్యక్షుడు కే శశి కుమార్ ఈసీ రాజశేఖర్ ను అభినందించారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి వెండి బహుకరణ



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాలకు వెండి తొడుగుల నిమిత్తం సేకరిస్తున్న వెండి నీ అనేకమంది భక్తులు సమర్పిస్తున్నారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన మల్లారి రవీంద్ర జయమ్మ దంపతులు 120 గ్రాముల వెండిని స్వామి వారికి బహుకరించారు. ఈ సందర్భంగా పట్వారి అరవిందరావు అర్చకులు వారికి స్వామివారి శాలువా అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు.

## మొక్కలు అమ్ముకోలేక ఆగిపోయిన గుండె



**సూర్య ఉండవెల్లిన్యూస్:** ఆరు కాలం కష్టించి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోలేక రైతు గుండె ఆగిన సంఘటన. వివరాల్లోకి వెళితే. ఉండవెల్లి మండల పరిధిలోని బొంకూరు గ్రామంలో బోయ జమ్మన్న తన పొలంలో మొక్కజొన్న పంట పండించి అమ్ముకునేందుకు కనుకుంట్ల కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లి నిరీక్షణతో ఉన్న అక్కడ పరిస్థితులను చూసి గిట్టుబాటు ధరకు అమ్ముకోలేనని రైతు గుండె ఆగిపోయింది. బుధవారం సాయంత్రము రైతు వేదిక దగ్గర రైతు మృతి చెందడంతో రైతులు నిరుస్తాపడ్డారు. రైతు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే విజయుడు ఆ కుటుంబాన్ని సందర్శించి ప్రగడ సానుభూతి తెలియజేసి అంత్యక్రియలకు హాజరయ్యారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందిని అదనంగా ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యే విజయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభిమానులు చల్ల అభిమానులు పార్టీ కార్యకర్తలు రైతులు స్థానికులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని విడుదల చేసిన అమ్రాబాద్ సర్పంచ్ చిగుళ్ల కోటయ్య.



**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలోని అమరేశ్వర ఆలయంలో గురువారం నాడు జనవరి 15న జరిగే ప్రభుత్వానికి సంబంధించిన కరపత్రాన్ని అమ్రాబాద్ సర్పంచ్ చిగుళ్ల కోటయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా అమరేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు తిప్పర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో అమ్రాబాద్ ఉమ్మడి మండలాలకు సంబంధించిన వివిధ గ్రామాల భక్తులు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణాచారి. ఆంజనేయులు . కొండయ్య. వీరయ్య. చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొర్రెలు%-%మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం జప్తిసాదగోడు, మొల్గర, పెద్దాపూర్ గ్రామాలలో నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సదగోడు గ్రామ సర్పంచి భీంపకుల గెల్వమ్మ, ఉపసర్పంచ్ రాధిక, మొల్గర సర్పంచి సులోచనమ్మ, ఉపసర్పంచ్ రమేష్, పెద్దాపూర్ సర్పంచి సాయి బాబుగౌడ్, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకలకు కలిపి మొత్తం 3,568 జీవాలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు పశుపోషకులకు ఆర్థిక భారం తగ్గుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. జి. ప్రవీణ్ కుమార్, జెవిఓ శ్రీను, ఓఎస్ మిరాజ్, గోపాలమిత్రులు హబీబ్, తిరుపతయ్య, అంజయ్య, శ్రీనుల,రవీందర్ రావు ఆయా గ్రామాల జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనారిటీ శాఖల గురుకుల విద్యాలయాల్లో 2026%-%27 విద్యా సంవత్సరానికి గాను 5వ నుండి 9వ తరగతి ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఆసక్తిగల నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యాలయాలు విద్యార్థుల విద్యా అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకొని, మెరుగైన మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో సహజసిద్ధమైన ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి సుమారు రూ.1.70 లక్షలు ఖర్చు చేస్తూ ఈ గురుకులాలను నిర్వహిస్తోందని తెలిపారు. గురుకులాల్లో చదవడానికి ఆసక్తి గల అర్హులైన విద్యార్థులు జనవరి 21 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో గురుకులాల్లో చేరదలచిన బాలురు, బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్ వరకు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు నాణ్యమైన విద్య అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, అలాగే 6వ నుండి 9వ తరగతి వరకు ఖాళీల భర్తీకి కూడా దరఖాస్తులు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 22న రాష్ట్రవ్యాప్తంగా రాత పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు www.tgcet.cgg.gov.in, www.tgswreis.telangana.gov.in, www.mjptbcweis.telangana.gov.in వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎం.బీ చర్చిలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కేక్ ను కట్ చేసి పాస్టర్ కి తినిపించి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిస్సహాయుల పట్ల కరుణ, అవధులులేని త్యాగం, శాంతియుత జీవనం క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశాలు క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నే నడిపిస్తాయి. ఏసుప్రభు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర రైతాంగం, గద్వాల రైతులు, ప్రజలు వ్యాపారస్తులు, విద్యా, వైద్య, అన్ని రంగాలలో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ప్రభువుని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్, నాయకులు రాధాకృష్ణా రెడ్డి, మధు, మోబిన్ అన్వర్, మన్యం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు పథకాలు ఉపయోగించుకోవాలి
### గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో పశు వైద్యాధికారి వాసుదేవ్ ఆధ్వర్యంలో గొర్రెలు మేకలు ఉచిత నటల నివారణ మందులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ రైతులు ఆర్థిక అభివృద్ధిలో పాడి పశువులు కూడా ఒక భాగం అని పశువులు పెంపకానికి ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు అందిస్తుందని పాడి రైతులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బండారి రాజేశ్వరమ్మ. గ్రామ పశు సంరక్షణ అధ్యక్షుడు బండారి మల్లేష్ గ్రామ గొర్ల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్.. నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు

- రైతుల గొంతులను కోస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆన్లైన్ యాప్‌తో రైతులకు సాధ్యమేనా?
- కాలేశ్వరం రిపేరింగ్ చేతకాని అసమర్థత ప్రభుత్వం
- జూరాల భీమా కాలువ నీటిని ఆపకుంటే వాకిటి ఇంటి ముందు ధర్నా చేస్తాం!
- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**అమరచింత, సూర్య న్యూస్:** బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటికోచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం అమరచింత మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి కష్టాలు రాకుండా సాగునీటిని, ఎరువుల సరఫరాను చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో రైతులకు సాగునీటి విషయంలో గాని, ఎరువుల సరఫరాలో అనేక ఇబ్బందులను కలిగించి రైతుల గొంతులను కోసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద 15 ప్రాజెక్టులను నిర్మించి రైతులకు సాగునీటి నీ అందించిన కేసీఆర్ పై రేవంత్ తన స్థాయికి మించి మాట్లాడడం సిగ్గుచేటని చిట్టెం విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులను చేపట్టినీ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. రైతులకు ఎరువుల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. మక్తల్ నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నానని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పచ్చి అబద్ధాలను వల్లిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. జూరాల ప్రాజెక్టు బీమా పేజ్ 2 ద్వారా నీటిని మంత్రి జూపల్లి కృష్ణారావు తరలించకపోతుంటే మక్తల్ మంత్రి వాకిటి శ్రీహరికి సోయి లేదని విమర్శించారు. బీమా కాలువ ద్వారా సాగునీటీని ఆపకుంటే మంత్రి ఇంటి ముందర ధర్నా చేస్తామని చిట్టెం హెచ్చరించారు. వాకిటి శ్రీహరి గతంలో అనేక పార్టీలలో కండువాలను కప్పుకుని మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరిన వాకిటికి ఎలాంటి అర్హత లేదని తెలిపారు. తమ ప్రభుత్వంలో మక్తల్ నియోజకవర్గానికి కోటి 80 లక్షల చేప పిల్లల్ని చెరువులలో విడిచి మత్స్యకారులను ఆదుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లడం శ్రీహరికి లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పరిపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అందరూ కలిసి రాష్ట్రాన్ని దోచుకోవడమే తప్ప అభివృద్ధిపై ఆకాంక్ష లేదని రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. జూరాల ప్రాజెక్టు కింద రైతులకు సాగునీటిని విడుదల చేయకుండా క్రాప్ హాలిడేను ప్రకటించిన ఇప్పటివరకు ఆ ప్రభుత్వానికి జ్ఞానం వస్తలేదని విమర్శించారు. క్రాప్ హాలిడేను ప్రకటించిన మంత్రుల గాని, ఎమ్మెల్యేల గాని సమాచారం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా భూ కబ్జాలు, పర్సంటేజీలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎం. నరేష్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మస్తీపూర్ సర్పంచ్ సాంబశివుడు, నాయకులు రాజ్ కుమార్, జింక రవి, రియాజ్ అలీ, శివ, రిప్ దిలీప్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# కొన్నూరు చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
### - ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ రసూల్ బి గుడూషా



**మదనాపురం సూర్య:** మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిలో పాస్టర్ డానియల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రసూల్ బి గుడూషా మాట్లాడుతూ ప్రజలకు శాంతి వెలుగులు పంచిన కరుణామయుడు పాపాల నుండి మనవాళిని విముక్తి చిందే మహానుభావుడు ఏసుక్రీస్తుఅని అన్నారు. చర్చి సంఘం అధ్యక్షులుగుంటం సవరన్న పాస్టర్ డానియల్ తో కలిసి గ్రామ సర్పంచ్ రసూల్ బి గూడూషా ,ఉప సర్పంచ్ గుంటం రవికుమార్, వార్డు సభ్యులను లను శాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారిచే కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘం సభ్యులు, యువకులు, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**అమరచింత, సూర్యన్యూస్:** క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం అమరచింత మండలంలో క్రైస్తవ సోదరులు ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. మండల పరిధిలోని నాగలకడుమూరు, నందిమల్ల, మస్తిపూర్, సింగంపేట, ఈర్లదిన్నె, అమరచింత మున్సిపాలిటీ లోని ఎం బి. కర్మేల్ చర్చిలలో క్రైస్తవ సంఘాలు వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. అమరచింత పట్టణంలోని ఎంబి కర్మేల్ చర్చి పాస్టర్ హ్యాపీ పాల్, హానోక్ దేవ సుజాయి మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధించిన ప్రబోధాలను గూర్చి వివరించారు. క్రైస్తవ సోదరులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబి కార్మెల్ చర్చి కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ పీటర్, కార్యదర్శి దీన్ కుమార్, సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి ప్రకాశం, చర్చి పెద్దలు జేపి లూథర్, ఎస్పీ రత్నం, జే యల్ లెమియల్ రాజ్, శ్యాంసుందర్ తదితరు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757